# 5

# బహు గొప్ప రహస్యమును బయలుపరచుట

## (యోహాను 14)

*"మిమ్మును అనాథలుగా విడువను, మీయొద్దకు వత్తును. కొంతకాలమైన తరువాత లోకము నన్ను మరి ఎన్నడును చూడదు; అయితే మీరు నన్ను చూతురు. నేను జీవించుచున్నాను గనుక మీరును జీవింతురు. నేను నా తండ్రియందును, మీరు నాయందును నేను మీయందును ఉన్నామని ఆ దినమున మీరెరుగుదురు. నా ఆజ్ఞలను అంగీకరించి – వాటిని గైకొనువాడే నన్ను ప్రేమించువాడు; నన్ను ప్రేమించనివాడు నా తండ్రివలన ప్రేమింపబడును; నేనును వానిని ప్రేమించి, వానికి నన్ను కనబరచుకొందునని చెప్పెను. ఇస్కరియోతు కాని యూదా – ప్రభువా నీవు లోకమునకు కాక మాకు మాత్రమే నిన్ను నీవు కనబరచుకొనుటకేమి సంభవించెనని అడుగగా యేసు – ఒకడు నన్ను ప్రేమించినయెడల వాడు నా మాట గైకొనును, అప్పుడు నా తండ్రి వానిని ప్రేమించును, మేము వాని యొద్దకు – వచ్చి వానియొద్ద నివాసము చేతుము. నన్ను ప్రేమింపని వాడు నా మాటలు గైకొనడు; మీరు వినుచున్న మాట నా మాటకాదు, నన్ను పంపిన తండ్రిదే" (18–24 వచనాలు).*

ఆయన సిలువ వేయబడక మునుపు గురువారం రాత్రి మేడగదిలో అపొస్తలులతో యేసు మాట్లాడుచున్నప్పుడు, స్తబ్ధ సత్యమును ఆయన వారికి తెలియజేశాడు: ఆయన వారిని విడిచి వెళ్ళుచున్నాడు. ఆయన తండ్రియొద్దకు వెళ్ళుచున్న సంగతిని వారు సందిగ్ధముగా అర్థము చేసుకున్నారు (14:12), కాని ఏ విషయమైనను చెదరగొట్టినట్లుగా వారికి కన్పించింది. గందరగోళము, సంభ్రమము, మరియు అనిశ్చిత గాలిని నింపివేశాయి. ఆయన నుండి వారిని వేరుచేయుట అను దుఃఖపు బల్లెము వారిని పొడిచినది. "మనము ఏమి చేస్తాము? మన భవిష్యత్తు ఎలా ఉంటుంది? దీనిని మనం ఎలాగు నడిపించగలం?" అనే ప్రశ్నలు అనేకుల మనస్సులకు వచ్చియుండవచ్చు. యేసు వ్యక్తిగత ఉనికి అపొస్తలులకు గడిచిన మూడు సంవత్సరాలలో దృఢ ఆదరణను వారికి అందించాడు. ఆయన వారి కాపరియై యుండెను, మరియు వారు ఆయన గొఱ్ఱెలు ఆయనను వెంబడించుటకు వారు సమస్తమును విడిచిపెట్టారు, మరియు వారు ఒంటరిగా విడిచి పెట్టబడినట్లుగా భావించారు.

యేసు కలవరము చెందిన హృదయములను చేరి, వారు ఆయనను వేరొక రూపంలో మరియు మరొక విధముగా చూస్తారని యేసు వారికి తిరిగి అభయమిచ్చాడు, "నేను మిమ్ములను అనాథలుగా విడువను నేను మీయొద్దకు వత్తును" (14:18). అని ఆయన వారికి చెప్పాడు. అనాథలు అనే పదము (*orphanos*) క్రొత్త నిబంధనలో రెండుసార్లు మాత్రమే ఉపయోగించబడినది – ఇక్కడ మరియు యాకోబు 1:27లో ఉపయోగింపబడెను. అపొస్తలులు, ఇతర మాటలలో, సహాయము లేకుండ విడిచిపెట్టబడలేదు.

"కొంచెము కాలమైన తరువాత" – అనగా, ఆయన మరణము తరువాత, పునరుత్థానము మరియు పెంతెకొస్తు దినమున – ఆయన వారికి ప్రత్యక్ష పరచుకొంటాడు. "కొంచెము కాలమైన తరువాత" అని మృదువుగా వారికి చెప్పాడు, లోకము నన్ను మరెన్నడు చూడదు, అయితే మీరు నన్ను చూతురు. నేను జీవించుచున్నాను గనుక మీరును జీవింతురు

(14:19). ఈ ప్రత్యక్షత ఆయన తెలిపినది వారికొరకే, లోకమునకు కాదు. వారు మునుపు చూచినట్లుగా భౌతిక రూపంలో ఆయన తిరిగిరాడు. దానికంటె పునరుత్థానము చెందిన క్రీస్తు అపొస్తలులకు బయలు పర్చుకుంటాడు. మరియు ఆయనకు విధేయులైన వారందరికి బయలుపరచుకుంటాడు.

ఆయనను మరల చూసే సమయం వచ్చినప్పుడు, వారు గొప్ప జ్ఞానమండలములోనికి ప్రవేశిస్తారు. ఇంతకు మునుపు కంటె ఎక్కువ స్పష్టముగా ఆయన మరియు ఆయన తండ్రి ఏకమని అర్థముచేసుకుంటారు. వారు సత్యమును కొంతవరుకు నేర్చుకొనియుండిరి, కాని వారు చాలా గొప్ప అవగాహన గమ్యంలో ప్రవేశిస్తారు. దానికితోడు, వారు నిజముగా ఆయనయందు జీవిస్తున్నారని అర్థము చేసుకుంటారు “నేను నా తండ్రియందును, మీరు నాయందును, నేను మీయందును ఉన్నామని ఆ దినమున మీరెరుగుదురు” అని చెప్పాడు (14:20).

వారి జ్ఞానము వృద్ధిచెందడమేకాదు, గాని వారితో ఆయన బాంధవ్యము మరి ఎక్కువ సాన్నిహిత్యం అవుతుంది. వారు అన్ని గొప్ప రహస్యములను తెలుసుకునే అనుభవము కలిగిన వారై యుంటారు – ప్రభువు భూమిమీద చేసిన పరిచర్యంతటిని తెలుసుకుంటారు; “నా ఆజ్ఞలను అంగీకరించి వాటిని గైకొనువాడే నన్ను ప్రేమించువాడు; నన్ను ప్రేమించువాడు నా తండ్రివలన ప్రేమించబడును; నేనును వానిని ప్రేమించి, వానికి నన్ను కనబరచుకొందునని చెప్పెను” (14:21). ఆయన తెలియబరచుకొనుట వ్యక్తిగతము మరియు సొంత బయలుపరచుటయైయుండును.

ఈ మాటలు గ్రహించుట వారికి కష్టము. యూదా (ఇస్కరియోతు కాని) ఈలాగు చెప్పాడు, “ప్రభువా నీవు లోకమునకు కాక మాకు మాత్రమే నిన్ను నీవు కనబరచుకొనుటకేమి సంభవించెనని అడుగెను?” (14:22). ఆ పథకము లోకమునకు ఆయన ఎప్పుడొకప్పుడు తన్నుతాను తెలియజేసుకుంటాడని యూదా అనుకున్నాడు – కాని యూదా (జనులందరివలె) దేవుని పథకమును తప్పుగా అర్థము చేసుకున్నాడు. యేసు ఆయనకు విధేయలైన వారియందు నివాసముచేయుట దేవుని గొప్ప ప్రణాళికయై ఉంది. ఆందువలన, యేసు, “ఒకడు నన్ను ప్రేమించినయెడల వాడు నా మాట గైకొనును, అప్పుడు నా తండ్రి వానిని ప్రేమించును మేము వానియొద్దకు వచ్చి వానియొద్ద నివాసము చేతుము” (14:23).

ఇది అప్పుడు, గొప్పదైన రహస్యమును బయలుపరచుట అవుతుంది: తండ్రియైన దేవుడు మరియు కుమారుడైన యేసు మనతో నివసించుట వారు వచ్చి మరియు “మనతో నివాసము” చేస్తారు, మానవుల అనుభావాలలో యిలాంటిది మరొకటి లేదు. యేసు పుట్టినప్పుడు, యేసుకు ఇమ్మానుయేలు అని పేరు అనుగ్రహించ బడెను, అనగా “దేవుడు మనకు తోడు” అని అర్థము (మత్తయి 1:23). పాత మరియు క్రొత్త నిబంధనలు దేవుడు మనలో నివసిస్తానని దేవుడు సంకల్పించిన ప్రణాళికలోనికి మనలను నడిపిస్తాయి “మాతోకూడ మీకును సహవాసము కలుగునట్లు మేము చూచిన దానిని, వినిన దానిని మీకును తెలియజేయుచున్నాము, మన సహవాసమైతే తండ్రితో కూడను ఆయన కుమారుడైన యేసుతో కూడను ఉన్నది” (1 యోహాను 1:3). యేసు ఆయన అపొస్తలులకు ఈ విధముగా చెప్పాడు,

> నేను తండ్రిని వేడుకొందును, మీయొద్ద ఎల్లప్పుడునుండుటకై ఆయన వేరొక ఆదరణకర్తను,

> అనగా సత్యస్వరూపియాగు ఆత్మను మీకనుగ్రహించును. లోకము ఆయనను చూడదు, ఆయనను ఎరుగదు గనుక ఆయనను పొందనేరదు; మీరు ఆయనను ఎరుగుదురు. ఆయన మీతో కూడ నివసించును (14:16, 17).

ఈ సత్యము ఎంత అద్భుతముగా ప్రోత్సహిస్తున్నది! ఎలాగైనా, "ఎలా జరుగుతుంది?" అనే ఈ ప్రశ్న పుడుతుంది! మనకు తెలుసు లోకము ఈ నివాసమును అనుభవించదని, కాని ఆ నివాసము ప్రవేశించుటకు ఒక విశ్వాసి ఏమి చేయాలి? *క్రీస్తు సన్నిధానానికి ప్రవేశించుటకు మార్గమేది?*

## విశ్వాసము

*మొదటిగా, విశ్వాసమున్నది.* బైబిల్ సంబంధమైన విశ్వాసము, కేవలము, దేవుడు చెప్పిన దానిని మరియు దానిని చేయుటకు నమ్మకము మరియు ప్రేమ ఉండాలి. యేసుతో మన బాంధవ్యపు పునాది ఆయనయందు నమ్మకము, ఆయన మాటలను అంగీకరించి మరియు విశ్వాసము మరియు ప్రేమలో కొనసాగాలి, ఆయన ఈలాగు చెప్పాడు, "కొంతకాలమైన తరువాత లోకము నన్ను మరి ఎన్నడును చూడదు. అయితే మీరు నన్ను చూతురు. నేను జీవించుచున్నాను గనుక మీరును జీవింతురు" (14:19). మనము ఆయనను "చూస్తామని" మరియు మనలో "నివసిస్తాడని" వాగ్దానము చేశాడు. ఎవరు ఆయనయందు విశ్వాసముంచుతారో వారు మాత్రమే ఈ వాగ్దానముల నెరవేర్పును వారి జీవితంలో చూడగలరు.

## ప్రేమ

*రెండవది, ఆయనను ప్రేమించుట పటములో ఒక భాగము.* విశ్వాసము ప్రేమ కలిసిమెలసి ఉంటాయి. ఒకటి మరొక దానివైపు వెళుతుంది. విశ్వాసము ఆయన మాటలను అనుగ్రహించును: ప్రేమ ఆయన హృదయంలోనికి నడిపించును. యేసును ప్రేమించుట అనగా ఆనందముగా ఆయనను వెంబడిస్తూ మన హృదయాలను సమర్పించుట ఆయన చేసినదంతా కృతజ్ఞతతో ఆయన గుణాన్ని గ్రహించుటయే, ఆయన మంచితనమును మెచ్చుకొనుచు పూజించుట మరియు ఆయన జ్ఞానమునకు పవిత్ర గౌరవము, మనము ఆయన శిష్యులుగా సమర్పించుకొనుటయే. మనము ఈలాగు చదువుతాము, "నా ఆజ్ఞలను అంగీకరించి వాటిని గైకొనువాడే నన్ను ప్రేమించువాడు; నన్ను ప్రేమించువాడు నా తండ్రివలన ప్రేమింపబడును; నేనును వానిని ప్రేమించి, వానికి నన్ను కనబరచుకొందును అని చెప్పెను" (14:21). ఆయనను ప్రేమించు వారితో యేసు, ఆయన తండ్రి నివాసము చేస్తారు.

## విధేయత

*మూడవది, విధేయత అవసరమైయున్నది.* విశ్వాసము మరియు ప్రేమ క్రీస్తు మాటలు అభినందించుటకు, అంగీకరించుటకు మనలను ప్రేరేపిస్తాయి. యేసు ఈలాగు చెప్పాడు,

> "ఒక్కడు నన్ను ప్రేమించిన యెడల వాడు *నా మాట గైకొనును,* అప్పుడు నా తండ్రి వానిని ప్రేమించును, మేము వానియొద్దకు వచ్చి వానియొద్ద నివాసము చేతుము. నన్ను

ప్రేమింపనివాడు నా మాటలు గైకొనడు; *మీరు వినుచున్న మాట నామాట కాదు,* నన్ను పంపిన తండ్రిదే" (14:23, 24; నొక్కిచెప్పింది నాది).

నిజమైన విశ్వాసము మరియు ప్రేమ మనలను క్రీస్తునొద్దకు నడిపిస్తాయి. ఆయన మన విశ్వాసమునకు భక్తికి కర్త ఎవరు కుమారుని ప్రేమించి ఆయనకు విధేయులౌతారో వారి మీద పరలోకపు తండ్రి ప్రత్యక ప్రేమ ఉంటుంది.

**ముగింపు**

పాత నిబంధనలో గొప్పదైన ఒక రహస్యము బయలర్పచుట నిర్గమకాండము 33:17-23లో ఉన్నది. మోషే దేవుని వేడుకొన్నాడు, "నీ మహిమను చూపించూ" అని (నిర్గమకాండము 33:18). దేవుడీలాగు చెప్పాడు, "నా మంచి తనమంతయు నీయెదుట కనుపరచెదను; యెహోవా అను నామమును నీయెదుట ప్రకటించెదను ..." (నిర్గమకాండము 33:19). మోషే ఆయన ముఖమును చూడనియ్యలేదు, కాని మోషే ఆయన వెనుక పార్శ్వమును చూశాడు. ఆయన దాటివెళ్ళువరకు మోషేను బండ సందులో ఆయన చేతితో దాచి యుంచాడు. తరువాత ఆయన చేతిని తీసి ఆయన వెనుక పార్శ్వపు మహిమను చూడనిచ్చాడు. ఎలాంటి అనుభవమును మోషే పొందాడు! ఇది పాత నిబంధనలోని ఒక రకమైన ఒకే ఒక భాగము మాత్రమే.

పాత నిబంధన సంఘటనకంటె హెచ్చుగా యేసు మనలో ప్రతివారికి ఆయన రహస్యమును బయల్పరచుచున్నాడు - ఆ ప్రత్యక్షత ఆయన మనతో మరియు మనలోను నివసించుటయే. ఆయన బోధలద్వార ఆయనను తండ్రితోను, మనలను ఆయనలోనికి చేర్చుకొన్నవానిగాను, మనలో ప్రవేశించిన వానిగాను, మరియు తండ్రిని మనకు చూపించిన వానిగాను ఆయనను మనము చూడగలము.

---

*"మరియు మనమాయన ఆజ్ఞలను గైకొనిన యెడల, దీనివలననే ఆయనను ఎరిగియున్నామని తెలిసికొందుము. ఆయనను ఎరిగియున్నానని చెప్పుకొనుచు, ఆయన ఆజ్ఞలను గైకొననివాడు అబద్ధికుడు; వానిలో సత్యములేదు. ఆయన వాక్యము ఎవడుగైకొనునో వానిలో దేవుని ప్రేమ నిజముగా పరిపూర్ణమాయెను; ఆయనయందు నిలిచియున్నవాడని చెప్పుకొనువాడు ఆయన ఏలాగు నడుచుకొనెనో ఆలాగే తానును నడుచుకొన బద్ధుడైయున్నాడు. మనమాయనయందున్నామని దీనివలన తెలిసికొనుచున్నాము" (1 యోహాను 2:3-6).*